ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నల్లోండ వెంకటలక్ష్మి**, W/o : **ఈశ్వర్, వయస్సు** : 37 సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 3-3-101/1, గాంధీనగర్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామ పంచాయితి కురవి, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా మహబూబాబాద్ జిల్లా పరిషత్తు, మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రార్ మహబూబాబాద్ వారి పరిధిలో గల కురవి రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 364లోని ప్లాట్ నెం. 72లోని ఖాళీ స్థలము విస్తీర్ణము. 111.11 చ॥గ॥లు సమము 92.90 చ॥మీ॥ సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు, **డాక్యుమెంట్ నెం. 7123/2019**, గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : 30 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 141, **ఉత్తరం** : ప్లాటు నెం. 73, **దక్షిణం** : ప్లాటు నెం. 71.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చందా శంకర్**, S/o : **మంగయ్య, వయస్సు** : 44 సం॥లు, **వృత్తి** : ఆర్.యం.పి. వైద్యం, **నివాసం** : ఇ.నెం. 3-1-6/1, సూర్యాపేట రోడ్, మరిపెడ బంగ్లా, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **4** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: పురపాలక సంఘం మరిపెడ, మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మరిపెడ రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 285/ఉ మింజూమలే ఖాళీ స్థల విస్తీర్ణం. 242.00 చ॥గ॥లు సమము 202.34 చ॥మీ॥లు ఇందులో ఎలాంటి కట్టడములు నిర్మాణములు లేవు. డోర్ నెం. 5-1- చర్చి ఏరియా మెయిన్‌రోడ్డుకు కలదు., **డాక్యుమెంట్ నెం. 3368/2022**, గల ఆస్తికి హద్దులు: **తూర్పు** : షేక్ ఖాసీం స్థలం, **పడమర** : 110 ఫీట్ల ఆర్ &బి రోడ్డు, **ఉత్తరం** : ఎ.పాపయ్య స్థలం, **దక్షిణం** : జి.రూప్‌సింగ్ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, చంద్రుగడ్రెం గ్రామ కాపురస్తులగు శ్రీపతి పానకలక్ష్మి, భర్త: వీరయ్య (లేటు) నివాసం: గ్రామము: చంద్రుగూడెం, మండలం గూడూరు, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 7746/2020, తేది: 09-07-2020, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, చింతపల్లి గ్రామ పంచాయితి పరిధిలోని సర్వే నెం. 34/A/2, 34/A/4/13/1, మింజంలే ప్లాట్ నెం. 438 లోని ఖాళీ స్థల విస్తీర్ణం: 161.11 చ.గ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 435, పడమర: 30 ఫీట్ల ప్రపోజుడ్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 437, దక్షిణం: ప్లాట్ నెం. 439.
తేది: 24-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్**, అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ కాపురస్తులగు శ్రీ గుగులోతు రాజు, తండ్రి: మల్సూర్, నివాసం: గ్రామము: ఉప్పలపాడు, మండలం బయ్యారం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 8349/2012, తేది: 16-10-2012, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ పరిధిలోని సర్వే నెం. 552/2/2/A1, విస్తీర్ణం: 119.96 చ.గ.లు సమము: 100.30 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 18 ఫీట్ల వైడ్ రోడ్, పడమర: 30 ఫీట్ల వైడ్ రోడ్డు, ఉత్తరం: అమ్మిన వారి స్థలము, దక్షిణం: షేక్ రహమత్ అలీ స్థలము.
తేది: 24-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్**, అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్త తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటంట్స్ కావలెను. NGO's లో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర ॥ 9502879612.
KMM_11687

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

మోడల్ స్కూల్‌లో 27న ప్రవేశ పరీక్ష

నెల్లికుదురు, జూన్ 24: మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6, 7 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ.. గురువారం ఉదయం 11 గంటలకు పరీక్ష ఉంటుందని, 28న మెరిట్ ఆధారంగా సీట్లను భర్తీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

గుడుంబా పట్టివేత

డోర్నకల్, జూన్ 24: అక్రమంగా తయారు చేసి విక్రయిస్తున్న గుడుంబాను డోర్నకల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. సీఐ ఉపేందర్ కథనం ప్రకారం.. చాప్లతండాలో భూక్యా పద్మ గుడుంబా తయారీ చేసి విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్సై తిరుపతి సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నారు. 5లీటర్ల గుడుంబా, 100 లీటల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

బయ్యారం, జూన్ 24: మండలంలోని చుంచుబందం తండాకు చెందిన ధరావత్ నరేశ్‌కు చెందిన గేదె సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. రోజు వలే మేతకు వెళ్లగా పొలాల్లో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో షాకు గురై మృతి చెందింది. రూ.70 వే నష్టం జరిగిందని, బాధిత రైతు తెలిపాడు. ఘటనా స్థలానికి విద్యుత్ అధికారులు వెళ్లి పరిశీలించారు.

యువకుడిపై కుక్కల దాడి

గూడూరు, జూన్ 24: యువకుడిపై కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది. కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కే యాకూబ్ ఓ సంస్థలో కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం బైక్‌పై వెళ్తుండగా గూడూరు గ్రామ పంచాయతీ పరిధి వడ్డెరగూడెం కాలనీ వద్దకు రాగానే గుంపుగా ఉన్న కుక్కలు ఒక్కసారిగా యాకూబ్‌పై దాడి చేయడంతో కిందపడిపోయాడు. తలకు తీవ్రగాయలు కావడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లినట్లు తెలిపారు. కొంతకాలంగా గ్రామంలోని చంద్రుగూడెం, గూడూరు ప్రాంతాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తూ చిన్నారులు, వాహనదారులపై దాడులు చేస్తున్నా జీపీ ఉద్యోగులు, సిబ్బంది పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధిక ధరకు విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

గంగారం, జూన్ 24: మక్కజొన్న విత్తనాలను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. గంగారం, కొత్తగూడ మండలాల్లో ఎన్‌కే-30 మక్కజొన్న విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వం ప్రకటించిన ధర కంటే ఎక్కువకు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాల కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)లైవ్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి రవి, డివిజన్ కార్యదర్శి సూర్యం పాల్గొన్నారు.



డీఏవోకు వినతిపత్రం అందజేస్తున్న ప్రభాకర్, సంఘం నాయకలు

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి పనులు చేయాలి

- ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళీనాయక్
- మానుకోట మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకురావాలి
- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్, పక్కన ఎమ్మెల్సీ రవీందర్‌రావు, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జూన్ 24: మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అభివృద్ధి పనులను జాగ్రత్తగా చేయాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహబూబాబాద్‌లో నెహ్రూ సెంటర్ నుంచి మంగళ్‌కాలనీ వరకు చేపట్టే పత్తిపాక రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు కృషి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌లో అన్నిరకాల సదుపాయాలు పూర్తి చేసి సదరు వ్యాపారులకు అప్పగించాలని వివరించారు. ప్రతి వార్డులోని సమస్యలను వెలికితీసి నివేదిక అందజేయాలని, ప్రజల కంటే ఏది ముఖ్యం కాదని, వారికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.

మరిన్ని నిధులు తీసుకురావాలి : చైర్మన్

మహబూబాబాద్ మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకురావాలని ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళీనాయక్‌కు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో చేపట్టేందుకు రూ.80లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు అవసరమవుతాయని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు ప్రజల సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా పని చేయాలన్నారు. మున్సిపాలిటీలో మొత్తం 202 ఎజెండాలకు తీర్మానం చేయగా 200 ఎజెండాలకు ఆమోదం తెలిపారని, రానున్న బడ్జెట్‌లో ఇవన్నీ ప్రవేశపెట్టి ప్రజలకు కావాల్సిన అత్యవసర అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జనరల్ ఫండ్‌తోనే ఇప్పటి వరకు అభివృద్ధి చేశామని, ఇక అన్ని రకాల ఫైనాన్స్‌ల కింద నిధులు తెచ్చేందుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తమవంతు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, ఏఈ సురేశ్, వార్డు కౌన్సిలర్లు, మాజీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, యాళ్ల పుష్పలతారెడ్డి, మార్నేని శ్రీదేవి, సీపీఐ ఫ్లోర్‌లీడర్ అజయ్, నీరజారెడ్డి, వేణుమాధవ్, గోపిరత్నం, విజయమ్మ, అనురాధ, సీపీఐ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి, పోతరాజు రాజు, బానోత్ పద్మ, సలీం, డీ స్వాతీ శంకర్, కర్పూరపు పద్మ, భూక్యా శ్రీను, శాంతి, ఇందిర, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళీ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సేవలను థర్డ్ పార్టీకి అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూర్ణపు సోమయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, శ్రీనివాస్, కాంపెల్లి శ్రీనివాస్, మహేశ్, జగన్, వెంగళరావు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డి

తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జూన్ 24: తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలో లయన్స్‌క్లబ్ నిర్మించి చేపట్టిన హరిహర ముక్తి ధామంలో అదనపు వసతులు, అభివృద్ధి పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేసి అనంతరం మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, లయన్స్‌క్లబ్ పూర్వ గవర్నర్లు కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనర్సింహారావు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమరాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ పీ శాంతికుమార్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కౌన్సిలర్లు ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి : సీఐటీయూ

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బొల్లం అశోక్, కొమ్ము దేవేందర్ కోరారు. సోమవారం సీఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ నాయకులు అర్వపల్లి వెంకన్న, రాజశేఖర్, శ్రీరామ్, నర్సయ్య, సోమక్క, చంద్రమ్మ, యాకమ్మ, రమ, ఎలేంద్ర, స్వరూప, రాధా, చిన బాబు, యాకయ్య పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా ఉంటుందని, జిల్లాలోని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ప్రభుత్వం మోగా డీఎస్సీని ప్రకటించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 24: తెలంగాణ ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించాలని సోమవారం పట్టణంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట గుగులోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని, తక్కువ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో పోస్టులు ఖాళీగా ఉన్నవాటిని నింపలేదన్నారు. రాష్ట్రంలో టీచర్ ట్రైనింగ్ పొందిన అనేక మంది పోస్టుల కోసం ఎదురు చూస్తుంటే ప్రభుత్వం మెగా డీఎస్సీ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేసే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జిల్లా గ్రంథాలయం ఎదుట నిరసన తెలుపుతున్న యువత

అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెంచాలి

మహబూబాబాద్, జూన్ 24 : అంగన్‌వాడీ టీచర్లకు రూ.26 వేలు, హెల్పర్లకు రూ.21వేల కనీస వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీశారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రాల నిర్వహణకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ర శ్రావణ్, పద్మ, శారద, బీరమ్మ, జయమ్మ, స్వప్న, గీతా, రాణి, రాజమ్మ, రమాదేవి, వరిపల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్, మంద శంకర్, కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

క్రషర్ మిల్లును సీజ్ చేయాలి

కేసముద్రం, జూన్ 24: మండలంలోని అర్పనపల్లిలో సద్గురు క్రషర్ మిల్లును సీజ్ చేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. క్రషర్ మిల్లులో రాత్రి సమయంలో బ్లాస్టింగ్ చేయడం వల్ల భయందోళనకు గురవుతున్నామని, ఇండ్ల గోడలు, వ్యవసాయ బావులు ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేసి క్రషర్ మిల్లును సీజ్ చేయాలని కోరారు. పిట్టల మురళి, గంధసిరి సంతోష్, గందం రమేశ్, బత్తుల నరేశ్, అశోక్, సురేశ్, రాకేష్, వెంకటేశ్, పవన్, భరత్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, జూన్ 24: ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని 18 మండలాల నుంచి ప్రజల వచ్చి వివిధ రకాల సమస్యలపై అర్జీలు అందజేశారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్‌తో కలిసి కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 173 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సీఈవో నర్మద, డీడబ్ల్యూవో వరలక్ష్మి, జిల్లా, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలను శుభ్రంగా ఉంచాలి

మహబూబాబాద్ రూరల్: ఆశ్రమ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం సాయంత్రం రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గదులు, విద్యార్థుల వసతులను పరిశీలించారు. బోధన, హాస్టల్ మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, ప్రత్యేక తరగతులతో విద్యార్థులకు బోధన అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.

'పేద విద్యార్థులకు అండగా నిలవాలి'

తొర్రూరు, జూన్ 24: పేద విద్యార్థులకు అండగా నిలవాలని శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, ఎరుకల సంఘం మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో శైలజా యాదగిరి కుమార్తె శివాని జన్మదినం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. సంతోష్, శ్రీనివాస్, హెచ్ఎం యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

తొర్రూరు, జూన్ 24: మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బొరిశెట్టి అల్లాబాబు మాతృమూర్తి జయలక్ష్మి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు జయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ